
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం 4
నవంబర్ 2024



## రేవంత్ సర్కార్ మరో శుభవార్త.. ఇక నుంచి ప్రతి జిల్లాకో మార్కెట్!

మధిర ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలకు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త వినిపించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కీలక ప్రకట చేశారు. ఆధునిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. ప్రయోగాత్మకంగా ప్రతి జిల్లాకు ఒక మోడల్ మార్కెట్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల ప్రకటించారు. అందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మోడల్ మార్కెట్ల ఏర్పాట్లతో అటు రైతులతో పాటు ప్రజలకు కూడా లబ్ధి చేకూరుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

# మేము పక్కా లోకల్..

## అభివృద్ధి సంక్షేమాలే మా ధ్యేయం...

## ఎంఎల్ఏ మట్టా...

## సకల జన కార్తీక సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**సత్తుపల్లి నవంబర్ 3 ప్రజా జ్యోతి.**

పట్టణ శివారులో గల జలగం వెంగళరావు పార్క్, ఎదురుగా ఉన్న శ్రీ ప్రసన్న గణపతి చారిటబుల్, మరియు హిందూ భక్త ధార్మిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక సమారాధన ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రతం ఏర్పాటు చేసి,ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుణ్యప్రదమైన కార్తీక మాసం,హిందూ భక్త జనసాంద్రం ఒక చోట ఏకమై, కలిసి భోజనం చేయడం,ఎంతో ఆహ్లాదాన్ని, ఆనందాన్ని ఇస్తున్నదని, కార్తీకమాసం అంటేనే వానలు ముగిసి,వెన్నెల రాత్రులు ప్రారంభము అవుతాయని, చలి అంతగా ముదరని సమశీతోష్ణ వాతావరణంలో,ఈలాంటి జరుపుకోవడం ఒక పండుగ అన్నారు. ఆధ్యాత్మిక పరమైన భక్తులు, ఐకమత్యంతో పూజలు - మిగతా6లో

# కల్లూరు సొసైటీపై కలెక్టర్ సీరియస్




6

## సీఈఓ పై వేటుకు రంగం సిద్ధం...???

## అవినీతిని దాచిపెట్టిన అధికారులా మజాకా

## సిబ్బంది కమిషన్లపై అధికారులు కక్కుర్తి

## రికార్డులు ట్యాంపరింగ్ నిగ్గు తేల్చండి

# అక్రమంగా మట్టి తరలింపు



## పట్టించుకోని రెవెన్యూ,మైనింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులు.

## మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడేనా..

## సెలవు రోజులలో జోరుగా మట్టి రవాణా

## అక్రమంగా మట్టి తరలింపు పై ఏటువంటి పర్మిషన్స్ ఇవ్వలేదు మండల తహసిల్దార్


## విచారణ చేసి చర్యలు తీసుకుంటాం

**తిరుమలాయపాలెం, నవంబర్ 3, ప్రజా జ్యోతి :**

ప్రభుత్వం మట్టి, ఇసుక రవాణాపై కఠిన నిబంధనలు విధించినా మట్టి మాఫియా మాత్రం విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నా రెవెన్యూ, మైనింగ్, టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సెలవు రోజులలో అక్రమార్కులు రెచ్చిపోతూ వందల సంఖ్యలో ట్రాక్టర్లతో యథేచ్చగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో జెసిబి ల సహాయంతో మట్టిని ఇష్టానుసారంగా తోడేస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన రైస్ మిల్లు వ్యాపారి తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో నాలా కన్వర్షన్ చేయకుండా వ్యవసాయ భూమిని లీజుకు తీసుకొని ప్రభుత్వ - మిగతా6లో

# ధారావత్ చిన్నానాయక్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే.





కారేపల్లి, నవంబర్ 3, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం సూర్య తండా గ్రామం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఉమ్మడి పెరేపల్లి సర్పంచ్ దివంగత ధారావత్ చిన్నానాయక్ విగ్రహావిష్కరణ ఆదివారం ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ,మాజీ ఎంపీపీ భానోత్ దేవలా నాయక్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయతలే చిన్న నాయక్ కి నివాళి. చిన్నా నాయకు రైల్వే సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయాలని ఆయన గత సంవత్సరం అనారోగ్యంతో మరణించినారు, వారికి జ్ఞాపకార్థంగా గ్రామంలోని ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి వారిని స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ఈరోజు మనమందరం ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో విగ్రహావిష్కరణ చేసుకోవడం జరిగింది. గ్రామానికి చిన్న చేసిన సేవలను సర్పంచ్ గా పనిచేసిన సమయంలో గ్రామ అభివృద్ధికి పాటుపడిన సంఘటనను ఎప్పటికీ మర్చిపోను ఆయన మన మధ్యలో లేకున్నా ఉమ్మడి పేరేపల్లి గ్రామపంచాయతీకి ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు పద్మావతి రాందాస్, మాజీ ఎంపీటీసీ పార్వతి, మాజీ సర్పంచ్ హచ్చు, చందావత్ హరిదాస్, ధారావత్ గౌతమ్, చందావత్ వినోద్, జర్పుల ప్రసాద్, ఆంగోత్ రవి, బాదావత్ రాజు, భానోత్ లక్ష్మణ్, చందావత్ శంకర్, కాంతారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, పార్టీ జిల్లా నాయకులు బాణోత్ రామ్మూర్తి నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, గూగులోత్ భీముడు నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, భానోత్ హీరలాల్, మర్సకట్ల రోశయ్య,. మేదరి టోనీ, చిన్న కుటుంబ సభ్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అన్ని రకాల వృత్తులతోనే సమాజ మనుగడ.





## సత్తుపల్లి లో ఘనంగా సకల జన సమారాధన...

### అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్, అనగానంద భారతి..

సత్తుపల్లి రూరల్, నవంబర్3: (ప్రజా జ్యోతి) : అన్ని రకాల వృత్తులతోనే సమాజ మనుగడ సాధ్యమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. హిందూ భక్త ధార్మిక మండలి, శ్రీ ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పల్లి శివారులో గల ప్రసన్న గణపతి క్షేత్రంలో సకలజన సమారాధన , సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం జరిగింది. డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కామాయపాలెం దత్త సాయి ఆశ్రమం పీఠాధిపతి బ్రహ్మశ్రీ అనగానంద స్వామీజీ ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా ప్రసంగించారు. వారు మాట్లాడుతూ సమాజంలో కులం అనే అడ్డుగోడలు తొలగాలని సూచించారు. సత్తుపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా సకల జన సమారాధన నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. కులము కంటే గుణము గొప్పదని ప్రతి ఒక్కరూ గమనించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ప్రజలంతా సంఘటితమైనప్పుడే సనాతన ధర్మానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. మన ప్రకృతిని ,పర్యావరణాన్ని, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సత్తుపల్లిలో గత కొన్ని సంవత్సరాలుగా చక్కటి సహకార స్ఫూర్తితో స్నేహాన్ని ,సమైక్యతను పెంచే విధంగా సకల జన సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎక్కువ, తక్కువ అనే బేధం లేకుండా కలసి జీవించినప్పుడే సమాజంలో సుఖశాంతులు ఏర్పడతాయన్నారు. "సనాతన ధర్మ పరిరక్షణలో కులం నిర్వహించవలసిన పాత్ర " అనే అంశంపై అనగానంద స్వామీజీ ప్రవచనం చేశారు. ప్రతి సంవత్సరం పరమ శివునికి అత్యంత ఇష్టమైన కార్తీక మాసంలో సత్తుపల్లిలో సకల కులాలను ఈ విధంగా ఏకతాటి పైకి తీసుకురావడం, వారిలో సమైక్యతను, చైతన్యాన్ని నింపడం పట్ల నిర్వాహకులను అభినందించారు.

# మాదారంలో ఉచిత వైద్య శిబిరం.

కారేపల్లి , నవంబర్ 3,ప్రజా జ్యోతి : సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఇల్లందుకు చెందిన మణి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలు పలు రకాల జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించుకున్నారు. సుమారు వందమందికి పైగా ఈ ఉచిత వైద్య శిబిరంలో సేవలను వినియోగించుకున్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు కృషిచేసిన మాదారం గ్రామానికి చెందిన గుర్రం కిట్టును గ్రామస్తులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్ర శ్రీనివాసరావు, జాలాది వెంకన్న, భట్టు కళ్యాణ్,



చాగంటి అభిలాష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# నవంబర్ 8 నుండి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు.



## ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు.

సత్తుపల్లి నవంబర్3 ప్రజా జ్యోతి. : ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఈనెల 8 నుంచి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. టోర్నమెంట్ పోటీలు గెలుపొందిన మొదటి బహుమతి 50 వేలు,2వ బహుమతి 30వేలు గా ప్రకటించారు. వీటికి రిజిస్ట్రేషన్ ఈ నెల 6 వరకు చేపించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9866947172, 7680838169 సంప్రదించాలన్నా. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, గ్రాండ్ మౌలాలి,రఫీ,యునిస్ రాకేష్ తదితరులున్నారు.

# నేడు తిరుమలాయపాలెం మండల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి శీనన్న సమీక్షా సమావేశం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న పరిస్థితుల పై ఆయా గ్రామాల వారీగా సమీక్షించేందుకు సోమవారం (రేపు) ఉదయం 10గంటల నుంచి గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో కూసుమంచిలోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాల యంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై సమీక్ష జరుపుతారు. ఆయా గ్రామాల్లోని ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎం అండ్ హెచ్ ఓ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా. బి. కళావతి బాయి మర్యాదపూర్వకంగా శ్రీ సిటీ లోని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో ఆదివారం కలిసి, పూలమొక్క అందించారు.

## కారేపల్లిలో అయ్యప్ప స్వాముల దీక్ష ప్రారంభం.



కారేపల్లి, నవంబర్ 3, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్ర మైన కారేపల్లిలో అయ్యప్ప స్వామి మండల దీక్షాదారణ ఆదివారం ప్రారంభమైంది. స్థానిక గంగమ్మ తల్లి ఆలయ సమీపంలోని కమ్యూనిటీ హాల్లో అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేశారు. పూజారి నాగసాయి శర్మ గణపతి దేవుడు, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి చిత్రపటాలకు ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాలాదారులకు పలు సూచనలు, సలహాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాలిక సాంయ్య, కేతు మల్ల శ్రీనివాస్, సంగు సాయి, తాటికాయల శ్రీను, పాలిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్టైల్ ఫ్లెక్సీ వరల్డ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాసునాయక్.





కారేపల్లి , నవంబర్ 3,ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన స్టైల్ ఫ్లెక్సీ వరల్డ్ ను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించి, పూజలు నిర్వహించి, మిషన్ ఆన్ చేసి మొదటి ఫ్లెక్సీ ప్రింటింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింగరేణి మండల ప్రజలకు అందుబాటులో నూతన సాంకేతిక పరిజ్ఞానానికి తీసుకొని వచ్చినందుకు యజమాని భూక్యా అనిల్ ను అభినందించారు. నాణ్యమైన సేవలు అందించాలని ప్రజలందరితో సత్ సంబంధాలు కలిగి ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, సొసైటీ సీఈవో బొల్లు హనుమంతరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, నర్సింగ్ శ్రీనివాసరావు, ఆలోత్ ఈశ్వరి నందరాజ్, బానోత్ దేవ్లా, గుగులోత్ భీముడు, తోటకూరి రాంబాబు, దారావత్ భద్రునాయక్, బోళ్ళ రమేష్, సొందు, బోడా సైత్రాం, ఎండి.యాకూబ్ అలీ, వాంకుడోత్ గోపాల్, పెద్ద బోయిన ఉమాశంకర్, శ్రీను రెడ్డి, కడియాల సుధాకర్, అడప పుల్లారావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి అనిఫ్, తొగర శ్రీను, హట్కర్ రాంబాబు, గూగులోత్ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైరా ఎమ్మెల్యే.





### రైతులను అప్పుల ఊబిలో దింపిన కేసీఆర్.

### సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి సింగరేణికి మండలానికి సాగునీరు.

### ఎమ్మెల్యే రాందాస్‌నాయక్.

కారేపల్లి, నవంబర్ 03, ప్రజా జ్యోతి : తెలంగాణ రైతును లక్ష రూపాయల రుణమాఫీ పేరుతో అప్పుల ఊబిలో గత కేసిఆర్ ప్రభుత్వం దింపిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ విమర్శించారు. ఆదివారం సింగరేణి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.లక్ష రుణమాఫీ పై కేసీఆర్ మాయ మాటలు చెప్పిందని, రూ.లక్ష ఒకే సారి మాఫీ చేసి ఉంటే బ్యాంకులో రైతు ఖాతాలు యాక్టివేషన్ అయి ఉండి లబ్ధిపొందేవారన్నారు. దఫాల వారిగా రైతులకు మాఫీ అంటూ వడ్డీలకు వడ్డీలు పడి మొండి బకాయిలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో పాటు ప్రభుత్వంపై రూ.7వేల కోట్లు పెట్టిందని దానిని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు అమలుచేస్తుందన్నారు. ఉచిత బస్, ఉచిత విద్యుత్, గ్యాస్ కు రూ.500, రైతుపండిరచిన ధాన్యంకు రూ.500 బోనస్, రుణమాఫీ ఇప్పటికే అమలు చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగు అందిస్తానని సీతారామ ప్రాజెక్టుకు రూ.8వేల కోట్లు ఖర్చు చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం దానిని పక్కనపెట్టి చుక్కనీరు అందించలేదన్నారు. వృద్దాగా ఉన్న జలాలను కాంగ్రెస్ ప్రభుత్వం సద్వినియోగం చేసి నీటిని వైరా చెరువుకు రప్పించిందన్నారు. సింగరేణి మండలానికి సాగు నీరు అందించటానికి అన్ని వనరులను వినియోగిస్తానని, సీతారామ ప్రాజెక్టుకు బుగ్గవాగు ను వినియోగించుకోని సాగునీరు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. డిస్ట్రిబ్యూటర్ ద్వారా జూలూరుపాడు పాపకోల్లు, ప్రాంతంలో టన్నెల్ ఏర్పాటు చేసి నీటిని సింగరేణి మండలానికి వచ్చే ఏర్పాటు ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కే.నవీన్‌బాబు, ఎంపీడీవోజి. సురేందర్, తహశీల్దార్ ఎస్. సంపత్‌కుమార్, ఏవో,బి. అశోక్‌కుమార్, సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, సొసైటీ సీఈవో బొల్లు హనుమంతరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, ఆలోత్ ఈశ్వరి నందరాజ్, బానోత్ దేవ్లానాయక్, మేదరి వీర ప్రతాప్, గుగులోత్ భీముడు, తోటకూరి రాంబాబు, దారావత్ భద్రునాయక్, బోళ్ళ రమేష్, సొందు, బోడా సైత్రాం, ఎండి.యాకూబ్ అలీ, వాంకుడోత్ గోపాల్, శ్రీను రెడ్డి, కడియాల సుధాకర్, అడప పుల్లారావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి అనిఫ్, తొగర శ్రీను, హట్కర్, గూగు లోతు నాగవేణి, పాల్గొన్నారు .

# అమరుల త్యాగ ఫలితమే నేటి సమాజం.




### జిల్లా కార్యవర్గ సభ్యుడుఆవుల అశోక్.

కారేపల్లి, నవంబర్ 3, ప్రజాజ్యోతి : భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వీరుల త్యాగాల ఫలితమే నేటి సమాజమని మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆవుల అశోక్ అన్నారు. సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మాదారం గ్రామం ఎస్టీ కాలనీ సెంటర్ నందు ఆదివారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. నాయకులు పులకాని సత్తిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆవుల అశోక్ మాట్లాడుతూ నవంబర్ 1 నుండి 9 వరకు సంస్మరణ సభలు జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మాదారంలో ఎస్టీ కాలనీ సెంటర్లో పులకాని సత్తి రెడ్డి జెండాను ఆవిష్కరించారు ఎర్రజెండా నీడలు పనిచేసే అమరులైనటువంటి నాయకులు. కామ్రేడ్ దొరన్న కామ్రేడ్ బాటన్న కోటన్న సూసన్న చింత లక్ష్మి నంబూరి సీతారామరాజు డివి కృష్ణారెడ్డి ఎల్లన్న యాదన్న పాయం లక్ష్మీనారాయణ సూరపాక లక్ష్మీనారాయణ. స్మరించుకుంటూ సభలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ ప్రాంతంలో కరెంటు సౌకర్యం నీటి సౌకర్యం వచ్చేవరకు ప్రభుత్వాలతో కొట్లాడి ఏర్పాట్లు చేశారని తెలిపారు. అమరవీరులు చూపిన బాటలో పయనిస్తూ ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించే విధంగా మనమందరం పనిచేయాలని అలా పనిచేసినప్పుడే మనం అమరవీరులకి ఇచ్చే గౌరవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గూగులోతుతేజ నాయక్.గుమ్మడి సందీప్ ఎన్ వి రాకేష్. వేములపల్లి వీరన్న కోయిల శ్రీనివాసరావు చీమల నారాయణ.ముక్తి ప్రభాకర్.రామారావు కోయిల ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి











## సకల ఉద్యోగుల వనసమారాధన రాష్ట్ర మంత్రులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకథాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా, రైతు, జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని, ఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డీఏ లను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందు లను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా, వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు. గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ లలో ప్రభుత్వ ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు. ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు. ఉద్యోగుల కష్టాన్ని, త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. 40 సంవత్సరాలుగా తన హయాంలో పనిచేసిన అధికారుల కారణంగానే ప్రజలు తనను గుర్తు పెట్టుకున్నారని, రోడ్డు వేసిన, నీటిపారుదల పనులు జరిగిన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఉద్యోగుల శ్రమ ఉందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, పూర్వ వైభవం తీసుకుని రావడంలో ఉద్యోగులు దృష్టి సారించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రతి అంశాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతని, బాకీలను దశల వారీగా చెల్లిస్తూ ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఉద్యోగులకు తెలుసని, పేద ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉద్యోగులు నిజాయితీగా పని చేసే శక్తిని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ, గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం వచ్చాక మన హక్కుల గురించి ప్రశ్నించే స్వేచ్ఛ మనకు లభించిందని, సీఎం మన సమస్యల పరిష్కారం కోసం మనతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగుల జేఏసీ లేదని, సర్వీస్ రూల్స్ లేవని , ప్రశ్నిస్తే ప్రతిబంధకాలు, క్రిమినల్ కేసులు నమోదు చేశారని అన్నారు. రాబోయే మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దీపావళి తర్వాత ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. రైతులు, మహిళలతో పాటుగా ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమేనని సీఎం తెలిపారని, ప్రతి ఒక్కరితో చర్చించి ఇచ్చిన మాటలు అమలు చేస్తామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రావడానికి ఖమ్మం జిల్లా చైతన్యం కారణమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి సీఎం ముందుకు వచ్చారని అన్నారు. ఉద్యోసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణతో పాటు ఆర్కెస్ట్రా, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశిష్టంగా అలరించాయి. జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యలను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి. ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుదల

**మానవాభివృద్ధి సూచీలో పడిపోతున్న స్థానం**
**సామ్రాజ్యవాద వ్యతిరేక దేశాల ఐక్యత శుభ పరిణామం**
**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం**
**కాంగ్రెస్ పై అసంతృప్తి వ్యతిరేకంగా మారుతోంది**
**సీపీఐ (ఎం) ఖమ్మం టూటౌన్ కమిటీ 8వ మహాసభల్లో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుతోందని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వ రరావు తెలిపారు. మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అన్నారు. మానవాభివృద్ధి సూచీలో భారతదేశం స్థానం నానాటికి పడిపోతుందని తెలిపారు. స్థానిక మంచికంటి మీటింగ్ హాలులో ఆదివారం ఏర్పాటుచేసిన సీపీఐ (ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ 8వ మహాసభల్లో నున్నా ముఖ్యోపన్యాసం చేశారు. అమెరికా సామ్రాజ్యవాద కుట్రపూరిత చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సోషలిస్ట్ దేశంగా ఉన్న క్యూబా పై ఆంక్షలు ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితి సూచిస్తున్నా అమెరికా పెడచెవిన పెడుతోందన్నారు. అమెరికా ప్రయోజనం కోసం చైనా వ్యతిరేక వైఖరీని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. అమెరికా డాలర్ కు దీటుగా బ్రిక్స్ దేశాల కూటమి ప్రత్యేక కరెన్సీని రూపొందిస్తున్నట్లు చెప్పారు. సామ్రాజ్యవాద వ్యతిరేక కూటములు ఏకమవుతుండడం శు భపరిణామంగా పేర్కొన్నారు. మోడీ చెబుతున్నట్టుగా అభివృద్ధి రేటు బాగా ఉంటే మానవాభివృద్ధి ఎందుకు జరగట్లేదని ప్రశ్నించారు. మోడీకి ముందు ఆకలి సూచీలో ప్రపంచంలోనే 127 దేశాల్లో 55 స్థానాల్లో ఉన్న దేశం ఇప్పుడు 105వ స్థానానికి ఎందుకు పడిపోయిందని నిలదీశారు. భారతదేశంలో సంపదతో పాటు పేదరికం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపదనంతా ప్రధాని నరేంద్ర మోడీ కొద్ది మంది చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసి, రాజ్యాంగ హక్కులను హరించి మనవాదమును ముందుకు తీసుకొచ్చే మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని వారికి వ్యతిరేక చట్టాలను రూపొందిస్తున్నారని, మెజారిటీ హిందువులకు మైనారిటీలకు మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని తెలిపారు. దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులు బలపడుతున్నాయని చెప్పారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తాం అన్న బిజెపి, గతంలో ఉన్న 303 ఎంపీ స్థానాలను కూడా కోల్పోయి 246 సీట్లకు పరిమితమైన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్రంలో బిజెపి బలపడుతోందని తెలిపారు. ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని చెప్పారు. అవకాశం ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మరే పథకం సక్రమంగా అమలు కావడం లేదని చెప్పారు. ఇంటిలిజెన్స్ రిపోర్టుల్లో సైతం కాంగ్రెస్ పై మొన్నటి వరకు అసంతృప్తిగా ఉన్న ప్రజానీకం వ్యతిరేకంగా మారుతోందని తెలిపారు. ఆరు గ్యారెంటీలలో ఆసరా పింఛన్లు, ఆడపడుచులకు రూ. 2,500 భృతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరీతో వ్యవహరిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ అణచివేత ధోరణితో అధికారాన్ని కోల్పోయిందని, హామీల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. హామీల అమలులో నిర్లక్ష్యంపై పోరాటాలే శరణ్యమని ప్రజానీకం భావిస్తున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీలు మరింత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. గెలిచే పార్టీకే ఓటు వేసే సంప్రదాయం మొదలైందని, డబ్బులకు ఓట్లు అమ్ముకునే పరిస్థితి కమ్యూనిస్టులకు ఉండవద్దని హితవు పలికారు. ప్రజాస్వామ్య యుతంగా నడుస్తున్న పార్టీ సీపీఐ (ఎం) అని పునరుద్ఘాటించారు. ‘విజన్ 2020, వై నాట్ 175, సారు ‘కారు’ 16 ‘ అంటూ విర్రవీగిన పార్టీలు ఇప్పుడు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మన దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే శ్రీలంకలో అక్కడ అధికార పార్టీ అనుసరించిన ఫలితంగానే ఆ దేశస్తులు కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టినట్లు వివరించారు. దోపిడీని కూలదోసి సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. మచ్చా సూర్యం అధ్యక్షతన జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ మహాసభల్లో కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నివేదిక సమర్పించారు. తిరిగి పార్టీ టూ కార్యదర్శి గా బోడపట్ల సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్ర శ్రీకాంత్, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బివికె ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జబ్బర్ ,నవీన్ రెడ్డి, ఝాన్సీ, తిరుపతిరావు , మెరుగు సత్యనారాయణ, మనోహర్, ఆర్ ప్రకాష్ , త్రీ టౌన్ సెక్రటరీ బి శ్రీనువాసురావు, అర్బన్ సెక్రటరీ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు 8వేలు ఆర్థిక సహాయం... వడ్డెర సంఘం.



సత్తుపల్లి నవంబర్3 ప్రజా జ్యోతి. : పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన ఈర్ల వెంకటేశ్వరరావు వడ్డెర సంఘం నాయకుడు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వడ్డెర సంఘం నాయకులు రూ..8 వేలు రూపాయలను వారి తనయుడు కళ్యాణ్ కు అందించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘ నాయకులు మాట్లాడుతూ తమ కులంలో ఎవరైనా, ఎట్టైనా మరణిస్తే వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని అన్నారు. ఈ సేవను గత ఏడు సంవత్సరాల నుంచి నడిపిస్తున్నామని, మా కులంలో ఎవరు చనిపోయిన ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో,ఈ సేవ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.




సత్తుపల్లి రూరల్, నవంబర్ 3: (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గంగారం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం మరణించిన కంచి గోపీచంద్ కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలియజేసి ఆర్థిక సాయంతో పాటు కుటుంబ అవసరాలకు బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లా కిరణ్ ఆధ్వర్యంలో పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత మెగా వైద్య శిబిరం









ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : పేదల పక్షపాతి, పీడిత ప్రజల నాయకులు స్వర్గీయ పల్లా జాన్ రాములు 86 వ జయంతి సందర్భంగా కుమారుడు పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత పరీక్షలు మరియు మందులు ఉచితంగా ఇచ్చారు. ప్రతి సంవత్సరం పల్లా కిరణ్ కుమార్ నాన్న జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కరోనా సమయంలోనూ మరియు వరదల సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచి నిత్యావసర సరుకులు, త్రాగునీరు, మందులు మరియు బట్టలు పంపిణీ చేసినారు. ప్రత్యేకంగా క్యాన్సర్ తలసేమియా రోగులకు ఉచిత క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే పేద పిల్లలు ఫీజు కట్టలేని స్థితిలో ఉండగా పల్లా కిరణ్ కుమార్ కి ఆర్థిక సహాయం చేసి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గులగట్టు ఎల్లయ్య(రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్), లిసు ఖభోగి కోటేశ్వర రావు (రిటైర్డ్ లెక్చలర్), చిలకబత్తిని కనకయ్య, సి. హెచ్ రాజశేఖర్, రవి కిషోర్, తిరుమలరావు, పల్లా పవన్, దార శ్రావణ్ , పల్లా స్పందన ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుదక్షిణ ఫౌండేషన్ లో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన





## చేకూరి కాశయ్య, ఎస్వి నారాయణ విగ్రహాల ఆవిష్కరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : కరుణగిరి ప్రాంతంలోని గురుదక్షిణ ఫౌండేషన్ లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం పర్యటించారు. గురు దక్షిణ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు చేకూరి కాశయ్య విగ్రహంతో పాటు ఎస్వి నారాయణ విగ్రహాన్ని ఎంపీ ఆవిష్కరించారు. డిజిటల్ గ్రంథాలయం, కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి, ప్రతిష్టాత్మక గురుదక్షిణ ఫౌండేషన్ కార్యకలాపాలను విస్తరించడంలో చేకూరి కాశయ్య చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సిపిఐ నేత భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్



తిరుమలాయపాలెం, నవంబర్ 3, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల పరిధిలోని పడమటి తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ హుస్సేన్ నాయక్ ఇటీవల కన్నుమూశారు వారి కుటుంబన్నీ పరామర్శించారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన లాలమ్మా ఇటీవల కాలంలో కన్నుమూశారు వారి కుటుంబన్నీ పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్, రంగిశెట్టి కోటేశ్వరరావు, ఉపేందర్ జలగం సంపత్ రావు, షేక్. కరీం, షేక్ నజీర్ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం నగరం లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న - మాజీ ఎంపీ నామ

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం కార్పొరేషన్ 3వ, 5వ డివిజన్లలో ఆదివారం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల ఖమ్మం కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా బల్లేపల్లి లోని నివాసనికి వెళ్లి జగన్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్ మంచి రాజకీయ భవిష్యత్ వున్న బీసీ నాయకుడన్నారు. జగన్ మృతి పట్ల నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలానే ఖమ్మం కార్పొరేషన్, ఐదవ డివిజన్, ఖానాపురం హవేలీ, బాలాజీ నగర్ కు చెందిన యల్లంపల్లి హనుమంతరావు మాతృమూర్తి యల్లంపల్లి వరమ్మ ఇటీవల మృతి చెందగా నివాసానికి వెళ్లి వరమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నల్లమల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ 7వ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మణ్, నరసింహారావు, కొనకంచి వర ప్రసాద్, కాట్రాల శ్రీరాములు, ఆకుల వెంకటేశ్వర్లు, పల్లెబోయిన చంద్రం, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, పాటిబండ్ల ప్రసాద్ తో పాటు అంబటి కృష్ణయ్య, కావూరి శ్రీను, దొబ్బల నరసింహారావు, భూక్యా రమేష్, ఆత్కూరు నరేష్, నాగేందర్ సింగ్, రాజుల రామారావు, కాట్రాల దినేష్, అల్లాడి గురవయ్య, వి.రామకృష్ణ, పురం రమేష్, కె రమేష్ నామ సేవ సమితి రాజేష్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు సొసైటీ పై కలెక్టర్ సీరియస్

కల్లూరు నవంబర్ 03(ప్రజా జ్యోతి): కల్లూరు సొసైటీలో జరిగిన పలు అవినీతి అక్రమాలపై పలు దినపత్రికలో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది.రైతులకు నిరంతర సేవలు అందిస్తూ సొసైటీ అభివృద్ధి,రైతుల సంక్షేమం కోసం లక్ష్యంగా పనిచేయవలసిన అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.దీనిపై సమగ్ర విచారణ జరిపేందుకు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది.సొసైటీలో జరిగిన పలు అవినీతి ఆరోపణలను బయటికి రావాలంటే 51 ఎంక్వయిరీ వేసి సమగ్ర విచారణ జరిగినట్లయితే సీఈఓ పై వేటు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.సొసైటీలో జరుగుతున్న అవకతవకలు అవినీతి పై జిల్లా కలెక్టర్ స్పందిస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది.రెండు మూడు రోజుల్లో సొసైటీలో అవినీతి బహిర్గతం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ డిసిఓ కు ఆదేశించే విధంగా చర్యలు ఉంటాయని స్పష్టమవుతుంది.ప్రభుత్వ యంత్రాంగాన్ని,ఇటు పాలకవర్గాన్ని మోసం చేస్తూ చేసిన అవినీతి ధాన్యం కొనుగోలు ద్వారా వచ్చిన పది శాతం కమిషన్ సుమారు 12 లక్షలు కాజేశారని పలు ఆరోపణలు బహిర్గతం కావడంతో సీఈఓ కు ఉచ్చు బిగిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.అధికారులా మజాకా అన్నట్లుగా ముడుపులకు కక్కుర్తి పడిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కనపడుతుంది.ప్రతి మూడు నెలలకు సంవత్సరంలో జరిగే ఆడిట్లలో అవినీతి ఆరోపణలపై ఆధారాలు స్పష్టంగా కనబడుతున్న అధికారులు ఎందుకు దాచి పెడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉంది.ఎవరైతే తప్పుడు నివేదికలు సమర్పించి ఆడిట్ నిర్వహించారో వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది.అధికారులు వారిని కాపాడుకునే ప్రయత్నంలో ఆడిట్ రిపోర్ట్ లపై సమగ్ర విచారణ ఉన్నది ఉన్నట్లు జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఆడిట్ రికార్డుల ప్రకారం 3 నెలలు సంవత్సర కాలంలో జరిగే అధికారులు చేసిన తనిఖీల్లో భాగంగా 2006లో ప్రస్తుత సీఈఓ గా ఉన్న బీరవెల్లి శ్రీనివాసరావు సబ్ స్టాప్ గా 2021 వరకు ఉన్నట్లు ఆడిట్ రికార్డులు బహిర్గతం కాబడ్డాయి.ఆడిట్ రిపోర్టులు ఆధారాలతో సహా చేతికందడంతో సీఈఓ అవినీతి బట్టబయలైందని నిగూడముగా ఉన్న రిపోర్టులు ఎలా బయటికి వచ్చాయని తలలు పట్టుకుంటున్నారు.ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడన్న సామెతతో ధీమాగా ఉన్నాడు సిఈఓ శ్రీనివాసరావు.కానీ తాటిని తన్నేవాడు ఒకడుంటే తలదన్నే వాడు మరొకడుంటాడని అన్న చందంగా డైరెక్టర్ కృష్ణం శెట్టి నరసింహారావు అవినీతి అక్రమాలు వెలికి తీయడంతో ఇలా అవినీతి అక్రమాలు బయటపడతాయని ఎవరు ఊహించలేదు.గతంలో పనిచేసిన సీఈవో చారి రాసిన సర్వీసు రికార్డులు సంబంధించిన విషయం బయటకు పోవడంతో ఇప్పుడున్న రికార్డులు ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణ వినిపిస్తుంది. డైరెక్టర్లు,డైలీవేజ్ సిబ్బంది సొసైటీలో జరిగిన అవినీతి వారికి జరిగిన అన్యాయంపై స్పందించడంతో కాసులకు కక్కుర్తి పడిన అధికారులు కూడా ఇరుకులో పడ్డారు. ట్యాంపరింగ్,కమిషన్ గోల్మాల్, తప్పుడు రికార్డుల సమాచారం పై జిల్లా కలెక్టర్ సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది అన్న సంకేతాలు వెలువడుతున్నాయి.తమను కాపాడుకునే ప్రయత్నంలో ఇంకా ఎన్ని అడ్డదారులు తొక్కుతారో విచారణ నుండి ఎలా తప్పించుకోవాలని చూస్తారో చూడాలి మరి.ఏది ఏమైనా కల్లూరు సొసైటీలో జరిగిన అక్రమాలపై తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అన్న ప్రచారం జోరుగా సాగుతుంది.ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఆసక్తి తో ఎదురుచూస్తున్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు.

-మొదటిపేజీ తరువాయి

భూమి నుంచి సెలవు దినాలలో అధికారులు ఉండరనే ఉద్దేశ్యంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మట్టి అక్రమ తరలింపుపై అధికారులకు ప్రజలు, రైతులు చెప్పినా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. మహమదాపురం రెవిన్యూ పరిధిలోని సుబ్లేడ్ క్రాస్ రోడ్ సమీపాన ప్రభుత్వ భూమిలో శనివారం, ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జెసిబి సహాయంతో ట్రాక్టర్లలో మట్టిని యథేచ్ఛగా తరలించారు. అదే గ్రామానికి చెందిన మరో రైతు అది ప్రభుత్వ భూమి కాదని తన సొంత భూమని తనకు తెలియకుండా అతను తన సొంత భూమి నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నాడని వాపోయాడు.

మట్టిని అక్రమంగా తరలిస్తునారని రెవెన్యూ అధికారులకు చరవాణి సహాయంతో విషయం తెలియజేసిన పట్టించుకోలేదని పలువురు తెలిపారు. కొందరు అధికారుల అండదండలతోనే ఇష్టానుసారంగా మట్టిని తోలుతున్నారని రైతు ఆరోపిస్తున్నాడు. ఈ విషయమై తహశీల్దార్ పివి రామకృష్ణను ఒక న్యూస్ పత్రిక ప్రజా ప్రతినిధి వివరణ కోరగా మట్టి తరలింపు విషయం తమ దృష్టికి రాలేదన్నారు. ప్రభుత్వ భూములలో మట్టిని తరలించరాదని ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయంపై పూర్తిగా విచారణ చేసి ప్రభుత్వ భూమిలో మట్టిని తరలిస్తున్న జెసిబిలను, ట్రాక్టర్లను సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# మేము పక్కా లోకల్..

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవడం,సహపంక్తి భోజనం చేయడం, కార్తీకమాసానికి నిదర్శనం అన్నారు. మేము పక్కా లోకల్ అభివృద్ధి సంక్షేమాలే మా ఆయుధాలు,సమాజం, ప్రజల కోసం ఏది కావాలన్నా, ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని,ప్రజలు శ్రేయస్సు కోసం ఏమి చేయాలన్నా మా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని అన్నారు. మమ్మల్ని ఇంతగా ఆదరించి ఎంతో మెజారిటీ ఇచ్చిన మీకు ఏమి సేవచేయాలన్నా మేము వెనక అడుగు వేయము అని తెలిపినారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను కమిటీ సభ్యులు,పట్టణ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, కమిటీ నిర్వాహకులు, సత్తుపల్లి ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.